



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
ఏప్రిల్ 4, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# పనులు ఆపేయండి

## కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీం స్టే

**కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు స్టే.. కేసును సుమోటోగా తీసుకున్న ధర్మాసనం..**

**వందల ఎకరాల్లో చెట్లను కొట్టేస్తారా? అంత అత్యవసరం ఏమొచ్చింది?**

**కేంద్ర పర్యావరణ శాఖ అనుమతి తీసుకున్నారా?..అన్న జస్టిస్ గవాయి, జస్టిస్ అగస్టీన్ జార్జి**

**తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు పనులు నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశం**

**తమ ఉత్తర్వుల్లో ఉల్లంఘనలు జరిగితే సీఎస్ వ్యక్తిగతంగా బాధ్యత వహించాలని స్పష్టీకరణ**

**కంచ గచ్చిబౌలి ప్రాంతాన్ని సందర్శించి అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశం.. 16కు వాయిదా**

న్యూఢిల్లీ: కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం తీవ్రస్థాయిలో స్పందించింది. తమ తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఆ భూముల్లో చేపట్టిన అన్ని రకాల అభివృద్ధి పనులను నిలిపివేయాలంటూ తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. చట్టాన్ని ఎలా మీ చేతుల్లోకి తీసుకుంటారంటూ ప్రశ్నించింది. కేవలం మూడ్రోజుల వ్యవధిలో వంద ఎకరాల్లో చెట్లను కొట్టేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టిన ధర్మాసనం.. ఇది చాలా తీవ్రమైన విషయమని, అంత అత్యవసరం ఏమొచ్చిందంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసింది. కేంద్ర పర్యావరణ శాఖ అనుమతి తీసుకున్నారా? అని ప్రశ్నించింది. భూముల్లో ఎలాంటి పనులు చేపట్టకుండా స్టే విధించింది. తమ ఆదేశాల విషయంలో ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. కంచ గచ్చిబౌలి భూముల అంశాన్ని అమికస్ క్యూరీ పరమేశ్వర్ గురువారం ఉదయం జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టిన్ జార్జి మసీలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కేసును సుమోటోగా

(మిగతా 2వ పేజీలో)





# రణరంగంగా హెచ్‌సీయూ

## ముట్టడికి ప్రయత్నించిన ఏబీవీపీ.. 108 మంది అరెస్టు

**యూనివర్సిటీలో పటిష్ట బందోబస్తు**

**బీఆర్ఎస్ నేతలు దిలీప్, క్రిషాంక్‌పై కేసు నమోదు**

గచ్చిబౌలి : కంచ గచ్చిబౌలిలోని భూములకు సంబంధించిన వివాదం నేపథ్యంలో గురువారం ఉదయం ఏబీవీపీ ఆధ్వర్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ముట్టడికి ప్రయత్నించారు. ఉస్మానియా యూనివర్సిటీ, నగరం నుంచి ఆటోలు, బస్సుల్లో కార్యకర్తలు హెచ్‌సీయూ వద్దకు చేరుకున్నారు. పోలీసుల దృష్టి మరల్చి పదుల సంఖ్యలో నిరసనకారులు పలుమార్లు వర్సిటీ సర్వీస్ గేట్ నుంచి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వాగ్వాదం జరిగింది. ఏబీవీపీ కార్యకర్తలను అరెస్టు చేసే క్రమంలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో 108 మంది ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలను గచ్చిబౌలి పోలీసులు అరెస్టు చేశారు. వాహనాల్లో మొయినాబాద్, రాజేంద్రనగర్,

(మిగతా 2వ పేజీలో)



# వక్ఫ్ బిల్లుకు పార్లమెంటు ఆమోదం

**రాజ్యసభలోనూ గట్టెక్కిన 'ఉమీద్'**

**అనుకూలంగా 128, వ్యతిరేకంగా 95 ఓట్లు**

రెండు రోజుల పాటు జరిగిన సుదీర్ఘ చర్చ, తీవ్రస్థాయి వాదోపవాదాల అనంతరం వక్ఫ్ (సవరణ) బిల్లు–2025పై పార్లమెంటు ఆమోదముద్ర పడింది. విపక్షాల తీవ్ర అభ్యంతరాల మధ్యే లోక్‌సభ బుధవారం ఈ బిల్లును ఆమోదించడం తెలిసిందే. అది గురువారం రాజ్యసభ ఆమోదం కూడా పొందింది. 13 గంటలకు పైగా జరిగిన చర్చ అనంతరం అర్ధరాత్రి ఒంటి గంట దాటాక ఓటింగ్ ప్రక్రియ సుదీర్ఘంగా జరిగింది. దాదాపుగా ప్రతి సవరణపైనా ఓటింగ్‌కు విపక్షాలు పట్టుబట్టాయి. వాటి సవరణలన్నీ వీగిపోయాయి. చివరికి బిల్లు ఆమోదం పొందింది. దానికి అనుకూలంగా 128, వ్యతిరేకంగా 95 ఓట్లు పడ్డాయి. వక్ఫ్ బిల్లును కేంద్రం ఇక రాష్ట్రపతి ఆమోదానికి పంపనుంది. రాష్ట్రపతి సంతకం అనంతరం అది చట్టంగా రూపుదాల్చుతుంది. వక్ఫ్ బిల్లును లోక్‌సభ 288%–%232 ఓట్లతో ఆమోదించడం తెలిసిందే.

**సదుద్దేశమే: రిజిజు**

న్యూఢిల్లీ: వక్ఫ్ బిల్లుపై గురువారం అర్ధరాత్రి దాకా జరిగిన వాడివేడి చర్చ పెద్దల సభను వేడెక్కించింది. ఉమీద్ (యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్ ఎంపవర్‌మెంట్,

(మిగతా 2వ పేజీలో)

## మేము అధికారంలోకి వచ్చిన తర్వాత

# కంచ గచ్చిబౌలిలో ఎకోపార్కు

**అంగుళం కూడా వదలకుండా స్వాదీనం చేసుకుంటాం**

**ప్రపంచస్థాయి ప్రమాణాలతో నిర్మించి ప్రజలకు కానుకగా ఇస్తాం**

**సీఎం అంటే నియంత, చక్రవర్తి కాదు.. పెద్ద పాలేరు మాత్రమే**

**::: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**




హైదరాబాద్: మరో మూడేళ్లలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రంగారెడ్డి జిల్లా కంచ గచ్చిబౌలి లోని 400 ఎకరాల భూమిని తిరిగి స్వాధీనం చేసుకుంటామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. ఆ భూము ల్లో ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఎకో పార్క్‌ను ఏర్పా టు చేసి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు, ప్రజలకు కానుకగా ఇస్తామని ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్‌సీయూ భూమిని అంగట్లో సరుకులా చూస్తున్నారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి విసిరే బిస్కెట్లకు ఆశపడి ఎవరైనా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కొనుగోలు చేస్తే తీవ్రంగా నష్టపోతారని హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ 400 ఎకరాల్లో ప్రతీ అంగుళం భూమిని తిరిగి స్వాధీనం చేసుకుంటామని స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో గురువారం మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీశ్‌రెడ్డి, గంగుల కమలాకర్, ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్, కాలే రు వెంకటేశ్‌తో కలసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ప్రభు త్వం తన నిర్ణయం మార్చుకోని పక్షంలో హైదరాబాద్ ప్రజలతో కలసి సెంట్రల్ యూనివర్సిటీ వరకు ర్యాలీ చేపడతామన్నారు.

**విద్యార్థుల పోరాట స్ఫూర్తికి సెల్యూట్..**

'హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులు చేస్తున్న ఆందోళన, పోరాట స్ఫూర్తికి బీఆర్ఎస్ పార్టీ తరఫున సెల్యూట్ చేస్తున్నాం. పది రోజులుగా విద్యార్థులు పోరాటం చేస్తుంటే ప్రజాస్వామిక లక్షణాలున్న ప్రభుత్వమైతే వారిని పిలిచి మాట్లాడాలి. ఆందోళనను విరమింపజేసే ఆలోచన చేయాలి. కనీసం ప్రభుత్వ అధికారులు లేదా మంత్రిని పంపి విద్యార్థులతో చర్చించాలి. కానీ ఆందోళన చేస్తున్న విద్యార్థులను స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి 'గుంట నక్కలు'అంటూ సంబోధిస్తున్నారు. మరో మంత్రి పేమెంట్ బ్యాచ్ అంటూ

(మిగతా 2వ పేజీలో)



# 2028 వరకు వేచిచూడాల్సిందేనా?

## ఇదేనా మీ దృష్టిలో రీజనబుల్ టైం అంటే?

**తెలంగాణ స్పీకర్ కార్యదర్శి తరఫు న్యాయవాదికి సుప్రీం ప్రశ్న**

**ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు విచారణ.. తీర్పు రిజర్వ్**

**8 వారాల లోపు తీర్పు వెలువరించాలని కోరిన పిటిషనర్ల తరఫు న్యాయవాది**

**అంగీకరించిన జస్టిస్ గవాయి, జస్టిస్ అగస్టీన్ జార్జి ధర్మాసనం**

న్యూఢిల్లీ: 'ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపులకు పాల్పడి 14 నెలలు అవుతోంది. ఇది సరిపోదూ అన్నట్లు ఇంకా మరింత సమయం అడుగుతున్నారు?. ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకునేందుకు 2028 జనవరి వరకు వేచి చూడాల్సిందేనా?. ఇదేనా మీ దృష్టిలో రీజనబుల్ టైం అంటే?'అంటూ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ కార్యదర్శి తరఫు సీనియర్ న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ప్రజాస్వామ్యంలో ఉన్నామనే విషయాన్ని న్యాయవాదులు మర్చిపోతే ఎలా? అంటూ చురకలు వేసింది. బీఆర్ఎస్ తరఫున గెలిచిన ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించడంపై పలువురు ఇతర ఎమ్మెల్యేలు దాఖలు చేసిన ఎస్ఎల్‌పీ, రిట్ పిటిషన్లపై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టిన్ జార్జి మసీలతో కూడిన ధర్మాసనం గురువారం మరోసారి విచారణ చేపట్టింది. స్పీకర్ కార్యదర్శి తరఫున అభిషేక్ మనుసింఘ్వీ వాదనలు విన్పించారు. ఎస్ఎల్పిపై

(మిగతా 2వ పేజీలో)





# బీబీనగర్ మండల కేంద్రంలో దొడ్డి కొమరయ్య విగ్రహ ఆవిష్కరణలో డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

### విగ్రహ ఆవిష్కరణకు హాజరైన విమలక్క

### దూదిమెట్ల బాలరాజుయాదవ్, నెల్లికంటి సత్యం, డా.ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ : బీబీనగర్ మండల కేంద్రంలో తెలంగాణ ఆత్మ గౌరవ ప్రతీక దొడ్డి కొమురయ్య 98వ జయంతి సందర్భంగా విగ్రహ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న సామాజికవేత్త, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, అరుణోదయ సంస్కృతిక అధ్యక్షురాలు విమలక్క, మాజీ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు, దొడ్డి కొమరయ్య సాహసాలను వారి పోరాటాలను గుర్తు చేసుకున్నారు, దొడ్డి కొమరయ్యను ఆదర్శంగా తీసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు, దొడ్డి కొమరయ్య విగ్రహ ఆవిష్కరణ విచ్చేసిన బిఆర్ఎస్ నేత, సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ కు జన సన్మానం చేసి,మెమోటోను అందజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ,యాదాద్రి భువనగిరి జిల్లా, కురుమ యువ చైతన్య నాయకులు, కురుమ సంఘం నాయకులు బీబీనగర్ మండల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# రామయ్య కళ్యాణానికి తలంబ్రాలు వలిచే కార్యక్రమం

### దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి

వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 3 : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం ఉత్సవం దేవాలయంలో మహిళా భక్తులచే తలంబ్రాలు వడ్లు వలిచే కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చాలా మంది మహిళ చేత రామయ్య కళ్యాణానికి తలంబ్రాలు వలిచే కార్యక్రమంలో మేమందరము పాల్గొని తలంబ్రాలు తయారు చేయడం మాకెంతో తృప్తినిచ్చిందని సీతారాముల ఆశీస్సులు మా కుటుంబం పై ఉండాలని ప్రజలందరినీ సుఖశాంతులతో సీతారాములు ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామనీ మహిళా భక్తులు ఆనందంగా వ్యక్తం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెన్ రెడ్డి సంధ్య, కడారి కల్పన, డాక్ ఉజ్జిని లు మంజుల, బొబ్బిళ్ళ సంధ్య, వర్కాల వెన్నెల రవి గౌడ్ దేవాలయ ధర్మకర్త, కంశెట్టి శ్రీదేవి గుర్రం విమలమ్మ చింతల విజయలక్ష్మి, వర్కాల మంజుల,బొడ్డు నిర్మల,వీసం నిర్మల, గర్దాసు లక్ష్మి,సింగిరెడ్డి రజిత, డాక్టర్ మంచి కంటి రాజేశ్వరి,దాచేపల్లి లక్ష్మి,ముటుకులోజు శమంత, ముటుకులోజు నీరజ, సురోజు రాణి, సువర్ణ లక్ష్మి, అనూష రమాదేవి, బొబ్బిళ్ళ జ్యోతి, బొబ్బిళ్ళ అనూష, కావ్య,మామిడి వెంకటమ్మ, జోగ్రీగల లక్ష్మి, చింతల రాణి, వైశ్యరాజు భవాని, ఉల్లగంటి లక్ష్మి, జొన్నదల రమాదేవి,సొల్లేటి పద్మ,శాలిని, అశ్విని, వనం అర్చన,గడ్డిపాటి విజయలక్ష్మి,జూకంటి



రేవతి, దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేష్ వరకాల రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# గిరిజన తండాలలో సైతం వ్యతిరేకతను మూటగట్టుకున్న రేవంత్ సర్కార్

### బీజేపీ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్

### కాంగ్రెస్ హామీలకు ప్రజలు మోసపోయారు

### బీజేవైఎం నేత గూడూరు మంజునాథ్‌రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ : తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం పేరుతో ఇచ్చిన 6 గ్యారెంటీలలో ఏ ఒక్కటి నెరవేర్చకపోవడంతో నారాయణపురం మండలం పొర్లగడ్డ తండాలో భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా మండల అధ్యక్షులు ఆంబోతు హాతిరామ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన దరఖాస్తుల సేకరణ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన బిజెపి మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ తండాలోని వృద్ధులను, మహిళలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న సందర్భంగా ఆ తండా ప్రజలు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలకు మోసపోయి మేము ఓట్లు వేశామని,గెలిచిన తర్వాత రేవంత్ రెడ్డి మాకు ఇచ్చిన హామీలను పక్కనపెట్టి మమ్మల్ని నట్టేట ముంచాడని వృద్ధులు మహిళలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు, వారితో మాట్లాడిన అనంతరం రాజుగౌడ్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం



కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 2500/- రూపాయలు,వృద్ధులకు ఆసరా పింఛన్ 4000/- రూపాయలు ఇస్తానని బూటకపు హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలను మోసం చేసాడని,ఆ యొక్క పథకాలను వెంటనే అమలు చేసేదాకా అన్ని గ్రామాలలో పర్యటించి ప్రజల తరపున భారతీయ జనతా పార్టీ దరఖాస్తులు స్వీకరిస్తున్నామని దానికి ప్రజల తరపునుండి అనూహ్య స్పందన ఉందని,ఈరోజు మేము తీసుకున్న దరఖాస్తులను ప్రజల తరపున మండల తహసీల్దార్ కి మరియు జిల్లా కలెక్టర్ కి భారతీయ జనతా పార్టీ సంస్థాన్ నారాయణపురం మండల శాఖ ఆధ్వర్యంలో అందజేయడం జరుగుతుందని. ఆరోజు ప్రతి గ్రామం నుండి ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొనాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ భూత్ అధ్యక్షులు ఆంగోత్ భగవాన్ నాయక్,ఉదావత్ శంకర్ నాయక్, డీజే వైఎం మండల ప్రధాన కార్యదర్శి గూడూరు మంజునాథ్ రెడ్డి,సోషల్ మీడియా కన్వీనర్ కొర్ర రాజేష్ నాయక్ అంగోత్ రాజేందర్ నాయక్ బిజెపి సీనియర్ నాయకుడు ఉదావత్ రామకోటి నాయక్ ఉదావత్ రవిబాబా అంగోత్ అంజి నాయక్ గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు



## ఇంటి పన్నులు చెల్లించండి రాయితీలను పొందండి

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 3 : 2025బి26ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ 30వరకు ఇంటి పన్ను చెల్లింపు చేసేవారికి ఐదు శాతం రాయితీ ని ప్రభుత్వం కల్పించినదని, జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ కమిషనర్ టి.మనోహర్ తెలిపారు. రాయికల్ పట్టణం లోని ప్రజలు ఇంటి పన్ను సకాలంలో చెల్లించి రాయితీ అవకాశం వినియోగించుకోవాలని ఆయన కోరారు. మున్సిపాలిటీ అభివృద్ధి కి పన్ను చెల్లింపు దారులు సహకరించాలని తెలియజేస్తూ, గురువారం మున్సిపల్ సిబ్బంది వారు ఇంటింటా ఇంటి పన్ను వసూలు కార్యక్రమం ప్రారంభించారు. ఇందులో భాగంగా నాగారం వీధిలో ఇంటి పన్ను చెల్లింపు చేసిన చెరుకు పల్లవి కి పన్ను చెల్లింపు రశీదును అందజేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాయికల్ పట్టణం లో ముందుగా పన్ను చెల్లింపు చేసిన చెరుకు పల్లవి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటి, ఆర్ఐ అశోక్, బిల్ కలెక్టర్లు మందుల ప్రసాద్, దుబ్బ రాజ్ కుమార్, బి.నరేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతోనే సన్న బియ్యం పథకం

### దేవరకొండ లో 11 వార్డులో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్




దేవరకొండ ఏప్రిల్ 03 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలోని 11వ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ దుకాణాల వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు,అధికారులతో కలిసి ప్రారంభించి, లబ్ధిదారులకు పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు పేదలకు వరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతోనే రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పథకం అమలు జరిగిందన్నారు. నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, వడ్త్య దేవేందర్ నాయక్, పిఏసిఎస్ చైర్మన్లు డాక్టర్ వేణుధర్ రెడ్డి,కొండ్ర శ్రీశైలం యాదవ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ రహత్ అలీ, సిపిఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహా రెడ్డి,మాజీ పట్టణ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యునూస్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, సీనియర్ నాయకులు తిపార్థి రుక్మా రెడ్డి, శిరందాష్ కృష్ణయ్య,కౌన్సిలర్లు తాస్కిన సుల్తానా,పొన్నబోయిన సైదులు,జయ ప్రకాష్, తౌఫీక్,డీలర్ల సంఘం అధ్యక్షులు శంకర్ నాయక్,శ్రీనివాస్,డీలర్లు సురేష్ కుమార్,శ్రీను,దేవ,మాజీ సర్పంచులు లక్ష్మణ్ నాయక్, అగ్రికల్చరల్ ఏడీ శ్రీలక్ష్మి, ఎంపిడిఓ డానియల్, తహసీల్దార్ సంతోష్ కుమార్, డి టి సి ఎస్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్,యూత్ నాయకులు అమీర్,వెంకటేష్,యువ నాయకులు అశోక్ గౌడ్,బాబు రామ్ నాయక్,సుభాష్ నాయక్, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు,లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.



## స్వర్గీయ ఇజ్రాయిల్ కుటుంబానికి పూర్తి మద్దతుగా ఉంటా..సబితా ఇంద్రా రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత )..ఏప్రిల్ : 3 ...

మహేశ్వరం నియోజకవర్గంలోని తుమ్మలూరు కాకి ఈశ్వర్ ఫంక్షన్ హాల్ లో స్వర్గీయ ఇజ్రాయిల్ దశదినకర్మ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి పాల్గొని, ఆయనకు ఘన నివాళి అర్పించారు.శోకసంద్రంలో ఉన్న వారి కుటుంబ సభ్యులను ఆమె ఓదార్చి, వారి బాధను భాగస్వామ్యం అయ్యారు. ఇజ్రాయిల్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కుటుంబానికి పూర్తి మద్దతుగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, బంధువులు, స్నేహితులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సీనియర్ న్యాయవాది బాల్యం వెంకటాచలపతి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ : యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది, బాల్యం వెంకటచలపతి ఘన విజయం సాధించారు. వెంకటాచలపతికి మిత్రులు, ప్రజా సంఘాలు, ప్రముఖ నాయకులు, యువజన సంఘాల నాయకులు, ప్రముఖ వ్యాపారస్తులు, వెంకటచలపతికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదుల హక్కులను కాపాడడం.వారి వృత్తి నైపుణ్యాలను మెరుగుపరచడం న్యాయవ్యవస్థను బలోపేతం చేయడం, న్యాయవిద్యకు ప్రమాణాలను నిర్ధారించడం న్యాయవాదుల ప్రవర్తనను నియంత్రించడంలో ఎంతో అపార అనుభవం ఉన్న బాల్యం వెంకటచలపతి కృషి చేస్తారని తెలిపారు. బాల్యం వెంకటాచలపతికి ప్రముఖులు వారి నివాసానికి చేరుకొని ఘనంగా సన్మానించారు. చేరవాణి ద్వారా, సోషల్ మీడియా ద్వారా అభినందనలు తెలిపారు

## చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సీనియర్ న్యాయవాది బాల్యం వెంకటాచలపతి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ : యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది, బాల్యం వెంకటచలపతి ఘన విజయం సాధించారు. వెంకటాచలపతికి మిత్రులు, ప్రజా సంఘాలు, ప్రముఖ నాయకులు, యువజన సంఘాల నాయకులు, ప్రముఖ వ్యాపారస్తులు, వెంకటచలపతికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదుల హక్కులను కాపాడడం.వారి వృత్తి నైపుణ్యాలను మెరుగుపరచడం న్యాయవ్యవస్థను బలోపేతం చేయడం, న్యాయవిద్యకు ప్రమాణాలను నిర్ధారించడం న్యాయవాదుల ప్రవర్తనను నియంత్రించడంలో ఎంతో అపార అనుభవం ఉన్న బాల్యం వెంకటచలపతి కృషి చేస్తారని తెలిపారు. బాల్యం వెంకటాచలపతికి ప్రముఖులు వారి నివాసానికి చేరుకొని ఘనంగా సన్మానించారు. చేరవాణి ద్వారా, సోషల్ మీడియా ద్వారా అభినందనలు తెలిపారు





## తెలంగాణ ఆత్మ గౌరవ ప్రతీక దొడ్డి కొమరయ్య

### దొడ్డి కొమరయ్యను ఆదర్శంగా తీసుకోవాలి- డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ నగర్ : భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 98వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, బానిస బంధాల నుంచి విముక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నడుం బిగించి తెలంగాణ సాయుధ పోరాటంలో వీరమరణం పొందిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక దొడ్డి కొమరయ్య ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గంజి సందీప్, పండుగ కిరణ్, బొమ్మరపు బాలరాజ్, సోమని బాలయ్య, ర్యాకల నరసింహ, బిట్కూరి మహేష్, గుల్లని రాజు ఎస్.కె హైమత్, ఎస్ కె యాకూబ్ ,బిట్కూరి రాము, డి భాస్కర్, బిట్కూరి బిక్షపతి, గుల్లని అశోక్, గుల్లని సంజయ్, గొల్లని మల్లేష్, సోమన మహేష్, కోటా శ్రీనివాస్, గుండ్లపల్లి సుగుణాకర్, బిట్కూరి లోకేష్, చరణ్, ఎస్ కే హమీద్, ఎడ్ల వెంకటేష్ ,ఎస్.కె మహబూబ్ తాజ్ పూర్ గ్రామ పెద్దలు, ప్రజలు, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు



## దేశంలో విప్లవాత్మకం సన్న బియ్యం పంపిణీ

### జీడిపల్లి గ్రామ అధ్యక్షులు ఆంజనేయులు

కల్వకుర్తి ఏప్రిల్ 3 వార్త మిర్రర్ ప్రతినిధి:-దేశ చరిత్రలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విప్లవాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకం పేదల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోతుందని జీడిపల్లి గ్రామ అధ్యక్షులు కే అంజనేయులు పేర్కొన్నారు. ఈ పథకం పేదలకు ఒక వరమని ధనికులు తినే సన్నబియ్యాన్ని పేదలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్నారని తెలిపారు. ఇది ఒక గొప్ప అవకాశమని ఈ పథకాన్ని పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ప్రజా ప్రభుత్వం పేదల కోసం నిరంతరం శ్రమిస్తుందని ఇందుకు నిదర్శనమే సన్న బియ్యం ప్రారంభించడమేనని, అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రతి నెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కే అంజనేయులు, మాజీ సర్పంచ్ బీమ్లు నాయక్, పోలేపల్లి రమేష్ గౌడ్, కిష్టారెడ్డి, యాదయ్య, కేంచ శ్రీశైలం, శ్రీధర్ చారి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.




## తాజ్ పూర్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం

## బడీడు పిల్లలను బడిలో చేర్పిద్దాం- డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ జిల్లా నాయకులు, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బడిబయటి పిల్లల్ని గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు తెలిపారు. ప్రభుత్వ బడుల్లో పేద విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించడంలో కృషి చేస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు గ్రామ యువత పాల్గొన్నారు



## అనారోగ్యంతో మృతి చెందిన షేక్ బాషా

## కుటుంబానికి ఆర్ ఎస్ కే ఫౌండేషన్ చైర్మన్ ఆర్థిక చేయూత

### అధైర్య పడవద్దు అండగా ఉంటా- డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామానికి చెందిన షేక్ బాషా అనారోగ్యంతో మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఆర్.ఎస్.కె ఫౌండేషన్ చైర్మన్, సామాజికవేత్త, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ తక్షణ సహాయం కింద ఆ కుటుంబానికి 5000/వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. అండగా ఉంటా అధైర్య పడవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ యాకూబ్, షేక్ హైమద్, పండుగ కిరణ్, యాకూబ్, బొమ్మరపు బాలరాజు, సోమని బాలయ్య, హైమత్, ఓంకార్, వెంకటేష్, చరణ్, గంజి సందీప్, అమీర్, సుగుణాకర్, భాస్కర్, బిక్షపతి, తాజ్ పూర్ గ్రామ పెద్దలు, మైనార్టీ సోదరులు పాల్గొన్నారు



## అపూర్వ (పూర్వ )సమ్మేళనం

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : ఒకప్పుడు తాము స్కూల్ లో చేసిన చిలిపి అల్లరి పనులను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. రామచంద్రాపురం జిల్లా పరిషత్ పాఠశాల 1991-92 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు బీహెచ్ఈఎల్ టౌన్ షిప్ లోని శ్రీ శ్రీ పెద్దమ్మ ఆలయంలో కలుసుకొని పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకొని అ పాత జ్ఞాపకాలను నెమరు వేడుకుంటున్నారు. ఈ సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి మాట్లాడుతూ చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడం, వారి బాగోగులు తెలుసుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, చిన్నప్పుడు చేసిన అల్లరి, చిలిపి పనులు గుర్తు చేసుకోవడం ఆనందాన్నిచ్చిందని అన్నారు. మళ్లీ తరచుగా తామందరం ఇలా మళ్లీ కలుసుకోవాలని కోరుకు%శీ%టున్నట్లు తెలిపారు. కులమతాలకు అతీతంగా ఆనందంగా ఉండేది ఒక్క స్కూల్ రోజులేనని, అలాంటి రోజులు మళ్ళీ రావు అంటూ ఒకరినొకరు జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, రాజేందర్,సుభాష్, శ్యామ్, మనోహర్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, సతీష్, దశరథ్, సుదర్శన్, రాజు, జి శ్రీనివాస్, రాకేష్, దేవా, యాదగిరి, శ్రీనివాస్, వెంకట్రావు, దాసు, కుమార్, బాల చారి, ఆగమయ్య,యాదిరెడ్డిపూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## ధ్వజస్తంభ ప్రతిష్టాపన

## మహోత్సవానికి హాజరైన - శ్రీరాములు అందెల

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 3 ...

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అన్నపూర్ణ కాలనీలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవంలో ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అందరూ కలిసి శ్రీరాములు ని ఘనంగా స్వాగతించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి బడంగ్ పేట్ గ్రామ మాజీ సర్పంచ్ రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు నడికుడ యాదగిరి , మాజీ కార్పొరేటర్ బంగారు అనిత ప్రభాకర్ బిజెపి సీనియర్ నాయకులు రేసు నరసింహారెడ్డి, బెల్దే రాజు, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు లాలా సందీప్, సామ సుధాకర్ రెడ్డి, సైదులు, బీజేవైఎం నాయకులు బంగారు రాహుల్, ప్రవీణ్ గౌడ్, సాహిల్ శరత్ చంద్ర, సాయిక్రాంత్ చారి, రఘు చారి, కాలనీ అధ్యక్షులు వెంకటేష్, రేణు రావు మరియు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వనస్థలిపురం డివిజన్లో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మంజూరు చేయించిన అభివృద్ధి

## కార్యక్రమాలలో గత నాలుగేళ్లుగా కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి హాజరైన విషయాన్ని మర్చిపోయారా ..?

### మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి

ఎల్బీనగర్, 3 మార్చి: వనస్థలిపురం డివిజన్లో శంకుస్థాపన కార్యక్రమాలు ఎప్పుడు పెట్టికుందాం..మీరు ఎప్పుడు టైం ఇస్తారు అని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పిఎ వనస్థలిపురం కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డిని అడిగిన విషయం వాస్తవం కాదని..? మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి ప్రశ్నించారు. బుధవారం వనస్థలిపురం లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మినిస్టర్ ని కలిసాను. మినిస్టర్ వస్తా అన్నారని, వచ్చిన తర్వాత శంకుస్థాపనలు చేయాలని చెప్పడం వాస్తవం కాదా..? అని ప్రశ్నించారు.ఎనిమిది లక్షలు, పది లక్షల వరకు కూడా మినిస్టర్ ని పిలుస్తారా అని అడిగినప్పుడు రూపాయి పని ఉన్న మినిస్టర్ ని పిలుస్తా అని చెప్పి మరుసటి రోజు మీరు వెళ్లి శంకుస్థాపన చేయలేదా అని అన్నారు. సుధీర్ రెడ్డి పీ.ఏ.మీకు ఫోన్ చేయలేదని మీ పిల్లల మీద ఒట్టు వేయగలరా అని రాజశేఖర్ రెడ్డి అడిగారు. ఇంఛార్జి మంత్రి పేరు పెట్టుకొని సుధీర్ రెడ్డి రావొద్దు అనే నేపంతో మీరే శంకుస్థాపన చేయాలని కుట్రలు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు.ఇట్టి శంకుస్థాపన కార్యక్రమాలకు సుధీర్ రెడ్డి వస్తే వారికి ఎక్కడ మంచి పేరు వస్తుందో అనే భయం మీకు లేదా అని అన్నారు. నేనే ప్రొసీడింగ్ ఆర్డర్ తెచ్చానని కాపీ చూపెడుతూ ఇట్టి పనులు నేనే మంజూరు చేశానని, అయితే గత నాలుగు సంవత్సరాలు కాలంలో ఇలాంటి ప్రొసీడింగ్ ఆర్డర్లు చూపెట్టకుండా సుధీర్ రెడ్డి పాల్గొన్న శంకుస్థాపన కార్యక్రమంలో మీరు ఏ విధంగా పాల్గొన్నారని ఆయన ప్రశ్నించారు . సుధీర్ రెడ్డి నిధులు మంజూరు చేసిన కార్యక్రమంలో మీరు వారితో పాల్గొనలేదా అని రాజశేఖర్ రెడ్డి ప్రశ్నించారు. నాలుగు సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ఫోటో



ఎగ్జిబిషన్ టిఆర్ఎస్ నాయకులు వివరించారు. అభివృద్ధి విషయంలో ఎవరు ఎన్ని నిధులు మంజూరు చేశారో అనే విషయంలో సవాలుకు సిద్ధంగా ఉండాలని కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డికి సవాల్ చేశారు. వనస్థలిపురం ఫేస్. 4 లో హెచ్.ఎం. డి.ఏ.నిధులచే నిర్మించిన స్విమ్మింగ్ పూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నిన్ను ఆహ్వానించిన విషయాన్ని మరిచిపోయావని అన్నారు. అట్టి నిధులకు నీకు ఏమి అయిన సంబంధం ఉందా చెప్పాలని వెంకటేశ్వర్ రెడ్డి నిలదీశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు చింతల రవికుమార్ గుప్తా, నాయకులు మిట్ట రామ్మోహన్, రవికుమార్, రాంబాబు పాల్గొన్నారు.

## హైదరాబాద్ టూ హంకాంగ్ విమాన సేవలు

## పునఃప్రారంభంతో భారతదేశంతో కాథే పసిఫిక్ సంబంధాలను వృద్ధి చేసుకుంటుంది

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :భారతదేశంలోని తెలంగాణ రాష్ట్ర రాజధాని నగరం హైదరాబాద్ నుంచి మార్చి 31, 2025న నాన్-స్టాప్ ప్రయాణికుల సేవను పునఃప్రారంభించడంతో కాథే పసిఫిక్ భారతదేశంలో తన నెట్వర్క్ను మరింత బలోపేతం చేసుకుందనీ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సేవలు సోమవరం, గురువారం మరియు ఆదివారాల్లో వారానికి మూడు సార్లు అందుబాటులో ఉంటాయనీ నిర్వాహకులు తెలిపారు.గురువారం రోజు మాదాపూర్ లోని వెస్టిన్ హోటల్ లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం లో ఇందుకు సంబందించిన వివరాలు వెల్లడించారు.. హాంకాంగ్, వెలుపల వినియోగదారులకు మెరుగైన ప్రయాణ సంబంధాలను ఇది నిర్ధారిస్తుందనీ, ఈ సేవలు తిరిగి ప్రారంభం కావడం ద్వారా, కాథే పసిఫిక్ ఇప్పుడు ఐదు భారతీయ నగరాలు- ఢిల్లీ, ముంబయి, బెంగళూరు, చెన్నై మరియు హైదరాబాద్ల నుంచి సేవలు అందిస్తోందన్నారు. భారతదేశం నుంచి తన స్వస్థలమైన హాంకాంగ్కు అనుసంధానించే కీలక క్యారియర్గా తన పాత్రను పటిష్టం చేస్తుందనీ తెలిపారు. కాథే దక్షిణాసియా, మిడిల్ ఈస్ట్ మరియు ఆఫ్రికా రీజినల్ జనరల్ మేనేజర్ రాకేష్ రైకర్ మాట్లాడుతూ, "హైదరాబాద్కు విమానాలను తిరిగి ప్రారంభించడం మా భారతదేశ విస్తరణ వ్యూహంలో ఒక ముఖ్యమైన అడుగు. ఈ సేవలను తిరిగి అందుబాటులోకి తీసుకురావడం ద్వారా, భారతీయ ప్రయాణికులకు మరిన్ని ఎంపికలు, ఎక్కువ కనెక్టివిటీ, ప్రపంచ స్థాయి సేవలను అందించడానికి మేము కట్టుబడి ఉన్నామని వివరించారు. ఆర్థికంగా వృద్ధి చెందుతున్న హైదరాబాద్, పెరుగుతున్న అవుట్బౌండ్ ప్రయాణ డిమాండ్ దీనిని మా నెట్వర్క్కు కీలకమైన అడిషన్గా చేస్తుంది. మేము మా కార్యకలాపాలను మెరుగుపరుచుకుంటూనే, కనెక్షన్లను పెంపొందించడంపైనే మా దృష్టి ఉంటుంది- ప్రజలు, వ్యాపారాలు, ఆర్థిక వ్యవస్థలను దగ్గరకు తీసుకురావడం, అదే సమయంలో ప్రముఖ అంతర్జాతీయ విమానయాన కేంద్రంగా హాంకాంగ్ స్థానాన్ని బలోపేతం చేయడంపై దృష్టి సారించామనీ వివరించారు. ఈ కీలక మార్గంలో సేవలు తిరిగి ప్రారంభించడం గురించి జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లిమిటెడ్ సీఈఓ ప్రదీప్ పనికర్ మాట్లాడుతు "కాథే పసిఫిక్ను హైదరాబాద్కు తిరిగి స్వాగతించేందుకు తాము సంతోషిస్తున్నామనీ హైదరాబాద్, హాంకాంగ్ మధ్య ప్రత్యక్ష విమాన సేవలను తిరిగి ప్రారంభించడం మా అంతర్జాతీయ కనెక్టివిటీలో ఒక ముఖ్యమైన మైలురాయిని



సూచిస్తుందన్నారు. ఈ అభివృద్ధి ఈ రెండు డైనమిక్ ప్రాంతాల మధ్య బలమైన వ్యాపార సంబంధాలు, పర్యాటకాన్ని, సాంస్కృతిక మార్పిడిని సరళం చేస్తుందనీ, అదనంగా, సేవలు తిరిగి ప్రారంభం కావడం ద్వారా విలువైన బెల్లీ కార్గో సామర్థ్యాన్ని పరిచయం చేస్తుంది. ఇది హైదరాబాద్ మార్కెట్ కోసం మరింత సమయ-పరిమిత పరిష్కారాలను అందించేందుకు మాకు వీలు కల్పిస్తుంది. ముఖ్యంగా పాడైపోయే వస్తువులు, మెయిల్ మరియు కొరియర్ సేవలు వంటి టైమ్-సెన్సిటివ్ ఉత్పత్తులకు ప్రయోజనం చేకూరుస్తుందని వివరించారు. హైదరాబాద్ నుంచి విమానాల సేవలు ప్రారంభించడం ద్వారా కాథే పసిఫిక్ తన ప్రపంచ నెట్వర్క్లో భారతదేశం ప్రాముఖ్యతను చాటి చెబుతుంది. బిజినెస్ మరియు ఎకానమీ క్యాబిన్లను కలిగి ఉన్న ఎయిర్లైన్స్ ఎయిర్బస్ 330-300 విమానం ద్వారా ప్రత్యక్ష సేవలను అందిస్తోందన్నారు.కాథే పసిఫిక్ ఇప్పుడు భారతదేశంలోని ఐదు గమ్యస్థానాల నుంచి వారానికి మొత్తం 39 రిటర్న్ ప్యాసింజర్ ఫ్లైట్లలను నడుపుతోంది. ఇది సెప్టెంబర్ 1, 2025 నాటికి వారానికి 43 రిటర్న్ ప్రయాణాలకు పెంచుకోనుండగా, వీటిలో హైదరాబాద్ నుంచి వారానికి ఐదు విమానాలు, ఢిల్లీ నుంచి డబుల్-డైలీ విమానాలు, ముంబయి నుంచి వారానికి పది విమానాలు మరియు బెంగళూరు మరియు చెన్నై నుంచి రోజువారీ విమానాలు ఉన్నాయనీ తెలిపారు.

## విద్యార్థుల పై ఎలాంటి లాటి ఛార్జ్ జరుపలేదు - మాదాపూర్ డీసీపీ.



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : హెచ్సియులో విద్యార్థులపై పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారని 2.వ తేది న ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో కొన్ని విభాగాలలో వార్తలు వచ్చాయనీ అవి కరెక్ట్ కాదని మాదాపూర్ డీసీపీ వినీత్ ఒక ప్రకటన లో తెలిపారు.విద్యార్థులపై లాఠీ ఛార్జ్ జరగలేదని తెలియజేయడానికే. నిరసన తెలుపుతున్న విద్యార్థుల బృందంలోని కొంతమంది వ్యక్తులు విధుల్లో ఉన్న పురుషులు మరియు మహిళా పోలీసు సిబ్బందిని నెట్టివేసి, హోల్డింగ్ తాడును లాక్కోవడానికి ప్రయత్నించారు. తాడును తిరిగి పొందడానికి మరియు పోలీసు వ్యక్తిని నెట్టడానికి ప్రయత్నించిన వ్యక్తులను పంపించడానికి కనీస బలప్రయోగం చేయాల్సి వచ్చింది, ఇది అందుబాటులో ఉన్న వీడియోల నుండి చాలా స్పష్టంగా తెలుస్తుందన్నారు.శాంతిభద్రతలకు భంగం కలగకుండా ఉండటానికి, దానిపై ఆధారపడే ముందు, ప్రసారం చేయబడుతున్న ఏదైనా వార్తను అన్ని వాటాదారులు ధృవీకరించాలని అయన అభ్యర్థించారు.



## సొమ్ము కేంద్ర ప్రభుత్వానిది

## సోకు రాష్ట్ర ప్రభుత్వంనిది రామిడి వీరకర్ణ రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 3 ...

అల్మాస్గూడ గ్రామంలో రేషన్ షాపులను సందర్శించిన బిజెపి నాయకులు. కార్పొరేషన్ 2 బిజెపి అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి అల్మాస్గూడలోని రెండురేషన్ షాపులను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇస్తున్నటువంటి రేషన్ బియ్యంని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేస్తున్నారు. అయితే ఈ సన్న బియ్యం 5 కిలోలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందిఅని.ఒక్క కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని తెలజేయడం జరిగింది. ఇకనైనా కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఒక్కరికి కూడా కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదు అని ముందుగా ప్రజలందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని ఆరు గ్యారెంటీలు అమలు పరచాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామిడి శూర కర్ణ రెడ్డి,మహేందర్ రెడ్డి ,మధుసూదన్ రెడ్డి , నరేందర్ చారి,శివరాం రెడ్డి, కుమారస్వామి, రాంబాబు గౌడ్ ,శేఖర్ గౌడ్, సింహారెడ్డి, లక్ష్మీనారాయణ, రమేష్, సంతోష్ , తదితరులు పాల్గొనారు



## రజిని సురేష్ గౌడ్ ల వివాహ వేడుకలో

## పాల్గొన్న..చిగిరింత పారిజాత నరసింహ రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 3 ...

గురువారం బిఎన్ రెడ్డి నగర్ లోని బీడీ రెడ్డి గార్డెన్స్ లో 23వ డివిజన్ కి చెందిన కాలని అధ్యక్షులు మల్లయ్య గౌడ్ కుమార్తె రజిని సురేష్ గౌడ్ ల వివాహ వేడుకలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి కాలని వాసులు తదితరులు.పాల్గొన్నారు



## కార్బన్ డయాక్సైడ్ వదిలే కోనో కార్పస్ చెట్లను వెంటనే తొలగించాలి

కాప్రా,వార్త మిర్రర్,ఏప్రిల్ 3:కుషాయిగూడ ప్రధాన రహదారి మధ్యలో హరిత హారం పేరిట గత ప్రభుత్వం నాటిన కోనో కార్పస్ మొక్కలను వెంటనే తొలగించాలని కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్కిల్ డిసికి వినతిపత్రం సమర్పించారు.కోనో కార్పస్ మొక్కలు పెరిగి పెద్దవయ్యి మహా వృక్షం లా తయారై కుషాయిగూడ ప్రజల ఆరోగ్యం మీద తీవ్ర చెడు ప్రభావం చూపుతున్నాయన్నారు. ఈ కోనో కార్పస్ చెట్ల వల్ల ఉపయోగం లేకపోవడమే కాకుండా ఈ చెట్లు విడిచే కార్బన్ డయాక్సైడ్ పీల్చడం వలన కుషాయిగూడ ప్రజలకు,వర్తక వ్యాపారాలకు ఊపిరి తిత్తుల సమస్యలు,గుండె సంబంధిత వ్యాధులు తలెత్తుతున్నాయి అని అన్నారు.కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పనగట్ల చక్రపాణి గౌడ్ ఆధ్వర్యంలో కాప్రా మున్సిపల్ డిప్యుటీ కమిషనర్ జగన్ ని కలిసి ప్రజల ఆరోగ్యాలను దెబ్బ తీసే కోనో కోర్పస్ చెట్లను వెంటనే తొలగించి,మంచి అక్సీజన్ ఇచ్చే చెట్లను పెంచవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు చల్లా ప్రభాకర్,కొడకండ్ల యాదయ్య,క్యాత దినేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రివర్గంలో గిరిజనులకు చోటు కల్పించాలి: నర్ర బాలు



దేవరకొండ ఏప్రిల్ 03 వార్త మిర్రర్ :
కాంగ్రెస్ పార్టీ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ కి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఏఐసీసీ అధిష్టానానికి టిపిసిసి మీడియా అండ్ కమ్యూనికేషన్స్ జిల్లా కన్వీనర్ నర్ర బాలు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాతీర్పులో భాగంగా గిరిజనులు ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీని మద్దతు తెలిపి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి గిరిజనులు ఆశీర్వదించారని, రాష్ట్ర జనాభాలో దాదాపు 11% ఉన్న వారి అభ్యున్నతి కోసం కృషి చేయాలంటే గిరిజనులకు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని అలాగే గిరిజన ముద్దుబిడ్డగా, పార్టీ పట్ల విధేయత విశ్వాసం అపార అనుభవం కలిగిన గౌరవ శ్రీ నేనావత్ బాలునాయక్ గారికి మంత్రిగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గిరిజనుల పక్షాన కాంగ్రెస్ రాష్ట్ర పార్టీలో సుదీర్ఘ అనుభవం ఉన్న జెడ్పిటిసిగా, మార్కెట్ చైర్మన్ గా, జిల్లా పరిషత్ చైర్మన్ గా, రెండవసారి ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం కలిగిన ఎమ్మెల్యే బాలునాయక్ కి మంత్రిగా అవకాశం ఇస్తే దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధి కోసం, పార్టీ అభ్యున్నతి కోసం పాటుపడతారని నియోజకవర్గంలో ప్రజలు, కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారని ఆయన తెలిపారు.




## యువజన కాంగ్రెస్ వనపర్తి జిల్లా సమీక్ష సమావేశం సమావేశం లో పాల్గొన్న జిల్లా ఇంచార్జి జరుపుల లక్ష్మి

దేవరకొండ ఏప్రిల్ 03 వార్త మిర్రర్ :వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ మీటింగ్ కు ముఖ్యఅతిథిగా వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జి జరుపుల లక్ష్మి( రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ) మరియు అందె మోహన్(రాష్ట్ర ప్రధాన కార్యదర్శి)హాజరవడం జరిగింది.వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆదిత్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇంచార్జ్ జరుపుల లక్ష్మి మాట్లాడుతూ జిల్లా యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి వారందరికి శుభాకాంక్షలు తెలిజేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో యూత్ కాంగ్రెస్ ఏ విధంగా అయితే కష్టపడ్డారో అదే విధంగా అందరం కలిసికట్టుగా పనిచేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటామని అలాగె ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను రానున్న రోజులలో ముందు ముందు ప్రవేశపెట్టబోయే పథకాలను కూడా ప్రతిదాన్ని ప్రజల వద్దకు తీసుకు వెళ్తూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ బలోపేతానికి యూత్ కాంగ్రెస్ మరింత కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు వనపర్తి, కొల్లాపూర్, దేవరకద్ర నియోజకవర్గ నికి సంబంధించిన మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## దొడ్డి కొమురయ్య 98 వ జయంతి వేడుకల్లో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 3 ...మహేశ్వరం మండల కేంద్రంలో కురుమ సోదరులు ఘనంగా నిర్వహించిన "దొడ్డి కొమురయ్య 98 వ జయంతి" వేడుకల్లో పాల్గొని కొమురయ్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యులు పి.సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా సబితా మాట్లాడుతూ, దొడ్డి కొమరయ్య త్యాగాలు నేటి సమాజానికి మార్గదర్శకమని, ఆయన చూపిన దారిలో నడిచి సమాజ సేవకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానిక ప్రముఖులు పాల్గొని, దొడ్డి కొమరయ్య సేవలను స్మరించుకున్నారు. ఆయన చేసిన త్యాగాలు నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఆయన సమాజ హితార్థం చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని, భావితరాలకు ఆదర్శప్రాయమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానికులు ఆయన సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను కొనసాగించాలని అన్నారు



## హౌసింగ్ బోర్డ్ లోని రాజీవ్ గాంధీ పార్క్ లో మరమ్మతులను పూర్తి చేయాలి

కాప్రా,వార్త మిర్రర్,ఏప్రిల్ 03:మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ డివిజన్ లోని రాజీవ్ గాంధీ పార్క్ లో వెంటనే మరమ్మతులను పూర్తి చేయాలని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శంకర్ కు స్థానికులు వినతిపత్రం సమర్పించారు.రాజీవ్ గాంధీ పార్కు గత ఆరు నెలల నుండి మరమ్మతుల పేరిట పార్కు లో వాకర్స్ ను నిలిపివేశారు.మరమత్తు పనులు నత్తనడక సాగుతూ ఆరు నెలలు అయిన పూర్తి కాకపోవడంతో దాదాపు 20 కాలనీల వాకర్స్,సీనియర్ సిటిజన్స్,మహిళలు ఇబందికి గురవుతున్నారు.పిల్లలకు వేసవి సెలవులు రావడంతో పార్క్ ఉపయోగంలో లేకపోవడంతో ఆటపాటలకు దూరమవుతున్నారని అన్నారు.మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు.సమస్యపై వెంటనే స్పందించిన డిసి పార్కు పనులను పూర్తి చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షుడు రాం ప్రదీప్ మునుగంటి,తిమ్మారెడ్డి,సూర్య ప్రకాష్, జంగా బాలరాజు, ఎం.దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్ కలెక్టర్ త్రిపాఠి

డిండి ఏప్రిల్ 03 వార్త మిర్రర్ :డిండి మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఏఎస్పి మౌనిక తో కలిసి ప్రారంభించి,లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే. సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి అర్హత కుటుంబం,నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది అన్నారు.ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడింది అన్నారు.సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రతి లబ్ధిదారునికి హక్కు ఉన్న వారికి సహాయం అందేలా అధికారులను పర్యవేక్షించమని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే ప్రజలతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకొని బియ్యం సరఫరా విధానం, నాణ్యతపై లబ్ధిదారుల అభిప్రాయాలు స్వీకరించి, అవసరమైన చోట్ల మెరుగుదల కోసం అధికారులను ఆదేశించారు.అర్హత కలిగిన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం.తెలంగాణ రాష్ట్రంలో అర్హత కలిగిన వారందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేస్తాం.ఇది నిరంతర ప్రక్రియ.రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో పాటు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇచ్చే కార్యక్రమం చేపట్టడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఏ ఎస్ పి మౌనిక ఐపీఎస్ ఆర్డీవో రమణా రెడ్డి, డీఎస్ఓ హరీష్, తహసీల్దార్ అంబటి ఆంజనేయులు, ఎంపిడిఓ, డిటిసిఎస్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్, మండల అధికారులు, డిండి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేష్ రెడ్డి, సీనియర్ నాయకులు చింతలపూడి భాస్కర్ రెడ్డి,యాదగిరి రావు, తూమ్ బుచ్చి రెడ్డి, తూం సుమిత్ రెడ్డి, డీలర్ల సంఘం అధ్యక్షులు బద్దెల శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గడ్డమీద సాయి, శైలేష్,సర్వయ్య నాయక్, బాధ్య నాయక్, రేఖ్య నాయక్,వెంకటయ్య, రేషన్ డీలర్లు మంజుల శ్రీనివాస్, వెంకటయ్య,ఆనంద్, రవి,ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామపార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## నేటి యువత కళ్యాణ్ ని స్ఫూర్తిగా తీసుకోవాలి - గ్రూప్-1 లో 173వ ర్యాంకు సాధించిన కళ్యాణ్ ను ప్రశంసించిన - అందెల

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 3 ...
మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గ్రీన్ హోమ్స్ కాలనీకి చెందినటువంటి ముద్దగోని కళ్యాణ్ గౌడ్ ఇటీవల విడుదలైనటువంటి గ్రూప్-1 ఫలితాల్లో 173 వ ర్యాంకు సాధించిన నేపథ్యంలో గురువారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్‌లి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీరాములు కళ్యాణ్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ నేటి యువత కళ్యాణ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని అనుకున్న లక్ష్యాన్ని సాధించేవరకు విశ్రమించకుండా కృషి చేయాలని తద్వారా కష్టానికి తగ్గ ఫలితం దక్కుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి, రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, స్థానిక మాజీ కార్పొరేటర్లు, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గూడెపు ఇంద్రసేన, రామోజీ అమిత శ్రీశైలం చారి, సహకార బ్యాంక్ డైరెక్టర్ పెత్తుల పుల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు రామ్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు నిమ్మల రవికాంత్ గౌడ్, తోట అరేందర్ రెడ్డి, జనగే శ్రీశైలం యాదవ్, యాతం వెంకటేష్ యాదవ్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.



## రైతుల కోసం పాటుపడే రైతు ప్రభుత్వం

### - ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ ఏప్రిల్ 3:-( వార్త మిర్రర్) రాష్ట్రంలో ఉన్నది రైతు ప్రభుత్వమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. మిర్యాలగూడ మండలం అవంతిపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆధ్వర్యంలో గురువారం 1, 2, 3 సన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా నూతనంగా ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుందన్నారు. అలాగే రైతులకు గిట్టుబాటు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ కూడా అందజేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వమన్నారు. దేశంలోనే మొట్ట మొదటి సారి 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసి చూపించిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డీ.స్కై ల్యాబ్ నాయక్, పొదిల శ్రీనివాస్, కె.బసవయ్య గౌడ్, ఎస్కే జిందా, తహసీల్దార్ ఎన్. హరిబాబు, మార్కెట్ కమిటీ కార్యదర్శి వెంకటకృష్ణ, ఎంఏవో డి.సైదానాయక్, పిఎసిఎస్ అధ్యక్షులు బంటు శ్రీనివాస్, సంజీవరెడ్డి, జానకిరెడ్డి, రామక్రిష్ణ, సిఇఓ లచయ్య, సిపిఎం రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు వి.వెంకటేశ్వర్లు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.




## ప్రకృతి సంరక్షణే మన నిజమైన అభివృద్ధి అక్షిత ఫౌండేషన్

వార్త మిర్రర్ ప్రతినిధి చిలువేరు జంగయ్య ఏప్రిల్ 3 :( వార్త మిర్రర్ )రాష్ట్ర ప్రభుత్వం హైదారాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లోని 400 ఎకరాలలో ఉన్న అటవీ ప్రాంతాన్ని వేలం వేసే ప్రయత్నాన్ని వెంటనే విరమించుకోవాలి.. ఆందోళనలో అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేసీ హుందాగా వ్యవహరించాలి...అభివృద్ధి కోసం అడవులను నరకొద్దు!వృక్ష సంపద నాశనమైతే, భవిష్యత్ తరాలకు జీవనం ప్రమాదంలో పడుతుంది. నేడు అభివృద్ధి పేరుతో ఊహించని స్థాయిలో వృక్షాలను నరికివేయడం హేయమైన చర్య ,అభివృద్ధి అర్థవంతమైనది కావాలంటే ప్రకృతిని రక్షించడం తప్పనిసరి.కుమార్ రాపాక - సామాజిక వేత్త, వ్యవస్థాపక అధ్యక్షులు అక్షిత ఫౌండేషన్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్గానిక్ కెమిస్ట్రీలో డాక్టరేట్ పట్టా పొందిన ఉదరి గణేష్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 03చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడిపల్లి గ్రామానికి చెందిన ఊదరి బజార్ - ముత్తమ్మ కుమారుడు ఉదరి గణేష్ నిరుపేద కుటుంబానికి చెందిన గణేష్ హైదరాబాదులోని ప్రతిష్టాత్మక ఐఐసిటి నుంచి ఆర్గానిక్ కెమిస్ట్రీలో హైదరాబాదు హబ్సిగూడ ఆఫీసులో జరిగిన కార్యక్రమంలో డాక్టరేట్ పట్టాను ప్రొఫెసర్ ఎస్పీ సింగ్ చేతుల మీదుగా పట్టాను ఊదర్ గణేష్ అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంస్థ అధ్యాపకులు ,తోటి విద్యార్థులు కుటుంబ సభ్యులు గణేష్ ను అభినందించి భవిష్యత్తులో ఉన్నతమైన శిఖరాలు అధిరోహించాలని పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ ఐ ఐ సి టి హబ్సిగూడ క్యాంపస్ లో ఐదు సంవత్సరాలుగా చదువుకొని పాలిమర్స్ ఫంక్షనల్ మెటీరియల్స్ అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పి.హెచ్.డి ఆర్గానిక్ కెమిస్ట్ పట్టా పొందడం నాకు చాలా సంతోషకరంగా ఉందని భవిష్యత్తులో మరిన్ని పరిశోధనలు చేస్తానని చెప్పారు. అభినందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ మది నిరుపేద కుటుంబం మేము ఎన్ని ఇబ్బందులు పడిన నా కుమారుడు ఉదరి గణేష్ కు ఇబ్బంది పడొద్దు అనే ఉద్దేశంతో ఎంత వరకు కైన చదువుకుంటానంటే చదివిపిస్తామని నా కుమారుడు ఊదరి గణేష్ పి హెచ్ డి ఆర్గానిక్ కెమిస్ట్రీ పట్టా పొందడం చాలా సంతోషంగా ఉందన్నారు. రత్నం ఫౌండేషన్ చైర్మన్ ఊదరి మల్లేష్ గణేష్ ని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యాపకులు తోటి విద్యార్థులు పాల్గొన్నారు.



## కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి

కాప్రా,వార్త మిర్రర్,ఏప్రిల్ 03:బిఆర్ అంబేద్కర్ ను అవమానించేలా పార్లమెంటులో హెూం శాఖ మంత్రి అమీషా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా రాజీనామా చేయాలని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. జై బాబు,జై బీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఉప్పల్ నియోజక వర్గం అభియాన్ సన్నాహక సమావేశం గురువారం శ్రీ రస్తు కన్వెన్షన్ ఉప్పల్ భగాయత్ లో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా శోభ రాణి,ఉప్పల్ నియోజక వర్గ కోర్డినేటర్,జిల్లా ప్రెసిడెంట్ హరివర్ధన్ రెడ్డి,చెర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పాల్గొని ప్రసంగించారు.భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను, మన రాజ్యాంగాన్ని అవమానించడమే బీజేపీ లక్ష్యంగా చేసుకుందని విమర్శించారు. బీజేపీ,అనుబంధ సంస్థల దాడులను తిప్పి కొట్టి రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ అంబేద్కర్‌ను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.బిఆర్ అంబేద్కర్ ను అవమానించేలా పార్లమెంటులో హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ కేంద్ర నాయకత్వం జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమానికి పిలుపును ఇచ్చిందన్నారు.ఏఐసీసీ,టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆదేశానుసారం ఉప్పల్ నియోజకవర్గం లోను కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని డివిజన్ల అధ్యక్షులు, మహిళా, యువజన కాంగ్రెస్,ఎన్.ఎస్.యు.ఐ,ఇతర విభాగాల సీనియర్ నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.



## ప్రతి రేషన్ షాపు ముందు నరేంద్రమోడీ ఫోటో పెట్టాలి.

### - బిజెపి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్

కల్వకుర్తి ఏప్రిల్ 3 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మున్సిపాలిటీ సిల్లారుపల్లిలోని 9వ రేషన్ షాప్ వద్ద సన్నబియ్యం పంపిణీ పథకం బిజెపి నాయకులు ప్రారంభించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉగాదికి ప్రారంభించిన 6 కేజీల సన్నబియ్యం పథకంలో కేంద్ర ప్రభుత్వ వాటా 5 కేజీలు ఉన్నందున తెలంగాణ వ్యాప్తంగా ఉన్న రేషన్ షాపుల వద్ద భారత ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో ఖచ్చితంగా పెట్టాలని అందుకు అనుగుణంగా కలెక్టర్లు, ఆర్డీవోలు,ఎమ్మార్వోలు,రేషన్ డీలర్లు పై చర్యలు తీసుకోవాలని లేని యెడల బిజెపి నాయకులు ఊరు,వాడ తిరిగే ప్రజల ముందుకు మీ కుట్రలను బయట పెడతామని కల్వకుర్తి పట్టణ బిజెపి అధ్యక్షులు గన్నోజు బాబీదేవ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్ ,జిల్లా ఉపాధ్యక్షులు నీరు కంటి రాఘవేందర్ గౌడ్,జిల్లా కౌన్సిల్ మెంబర్ బృంగి వివేకానంద, మాజీ అధ్యక్షులు బోడ నరసింహ,గుండోజో గంగాధర చారి,బీజేవైఎం జిల్లా సెక్రెటరీ ధన్నోజు నరేష్ చారి, నాయకులు మిరియానం శ్రీకాంత్,పెద్దారి పర్వతాలు, నాప శివ,తోడేటి అరవింద్ రెడ్డి,దేవర్ల కుమార్,రేషన్ డీలర్ మహమ్మద్ సిరాజుద్దీన్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రతి రేషన్ షాప్ లో మోదీ ఫోటో పెట్టాలి

కల్వకుర్తిఊర్కొండ ఏప్రిల్ 3 వార్త మిర్రర్ ప్రతినిధి:–ఊర్కొండ మండలంలోని మాదారం, ఇప్పపాడు గ్రామంలో ఊర్కొండ బిజెపి మండల అధ్యక్షులు కే రాజేందర్ గౌడ్,ఆధ్వర్యంలో రేషన్ షాపుని సందర్శించడం జరిగింది. గత ఐదు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేదలను దృష్టిలో ఉంచుకొని ఉచిత రేషన్ని ప్రవేశపెట్టడం జరిగింది. అదే విధంగా ఇప్పుడు సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుంది.మోడీ ఆలోచన ప్రతి పేదవాడి ఆకలి తీర్చాలని కడుపు నిండాలని ఆయన ఆలోచనలు భాగంగానే ఉచిత రేషన్ ప్రవేశ పెట్టారు. ఇందుకుగాను ఆయనకు మాదారం గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఊర్కొండ మండల ఉపాధ్యక్షుడు జి రవీందర్ సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్,జక్క మల్లేష్ ఆంజనేయులు,పర్వతాలు గొల్ల జంగయ్య,బందిగయ్య బచ్చయ్య, బాలస్వామి, బిజెపి మండల నాయకులు కానుగుల బుచ్చయ్య, నారాయణ సుదర్శన్ రెడ్డి, వెంకట్ గౌడ్, దుబ్బా రాములు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





# బీసీల పై కాంగ్రెస్ పార్టీది సవతి తల్లి ప్రేమ రాజు నేత

కల్వకుర్తి ఏప్రిల్ 3 వార్త మిర్రర్ ప్రతినిధి:– బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు విద్యా ఉద్యోగ స్థానిక సంస్థలలో కల్పించే విషయం మీద కాంగ్రెస్ పార్టీ మీనమేషాలు లెక్కిస్తూ మళ్ళీ బీసీలను అయోమయానికి గురి చేస్తున్నరని మలి దశ తెలంగాణ ఉద్యమకారులు బిజెపి రాష్ట్ర నాయకులు రాజు నేత విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 3డి (డి ఫేమ్, డైలూట్, డివైడ్ ) విధానాన్ని బీసీల పట్ల అనుసరిస్తుందని, చిత్తశుద్ధి ఉంటే వెంటనే చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. 243 6 ప్రకారం రాష్ట్రాలలో స్థానిక సంస్థల రిజర్వేషన్లు పెంచుకునే అవకాశం రాజ్యాంగం పూర్తిగా రాష్ట్రాలకే ఇచ్చిందని తద్వారా రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లును గవర్నర్ కు పంపించి ఆమోదం పొందాలని తద్వారా వెంటనే గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసి 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలని రాజు నేత డిమాండ్ చేశారు. అలా చేయకుండా బీసీల అందరిని అయోమయానికి గురి చేస్తూ ఢిల్లీలో ధర్నా చేసి ఏదో సాధించినట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి మంత్రులు ఇతర నాయకులు అనుకుంటున్నారు. బిసి రిజర్వేషన్లు పెంచడానికి వీళ్లకు చిత్తశుద్ధి లేక స్వప్రయోజనాల కోసం మాత్రమే ఇలా చేస్తున్నారని స్పష్టం అవుతున్నది, బిసి సమాజమంతా ఈ మోసపూరిత వైఖరులను గమనిస్తున్నారని రాజు నేత తెలిపారు.



# సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన మాజీ ఎంపీపీ తాడూరు వెంకటరెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 03

చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట్ గ్రామంలో కమ్యూనిటీ హాల్ దగ్గర మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్ఠాత్మకమైనటువంటి పథకం పేదలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచల శ్రీనివాస్ సమక్షంలో రేషన్ డీలర్ చెంచల చంద్రకళ విష్ణు స్పెషల్ ఆఫీసర్ నాగరాజు విలేజ్ సెక్రటరీ విజయ్ కుమార్ సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చెంచల పెద్ద యాదయ్య,వర్కురి యాదయ్య, చీమ్మల వెంకట్ రెడ్డి, గంధం ఆంజనేయులు, పరిదం శేఖర్, మంటిపల్లి రాజు,పరిదం సురేష్, చెంచల మల్లేష్, చెంచల నాగేశ్వరావు, ముదంగుల యాదయ్య, బాతరాజు నర్సింహా, గంధం శంకర్,చెంచల జంగయ్య ,కంకణాల సాయి తదితరులు పాల్గొన్నారు



# ప్రజా ప్రభుత్వంలో పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలు

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ ఏప్రిల్ 3:– (వార్త మిర్రర్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామం, వేములపల్లి మండలం రావుల పెంట గ్రామాలలో లబ్ధి దారులకు బియ్యం పంపిణీని గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ నిరుపేదల కడుపు నింపేందుకు ఇచ్చే రేషన్ బియ్యం పథకం దొడ్డు రకం బియ్యం ఇవ్వడం ద్వారా వాటిని తినడానికి అనుగుణంగా లేక ఆ బియ్యం దొడ్డి దారిలో కొందరు దందాలు చేస్తూ ప్రజలకు అందకుండా ప్రభుత్వ ధనాన్ని వృథా చేస్తున్నారు అనే ఉద్దేశంతో ప్రతి సామాన్యులు తినగలిగే విధంగా దేశం లోనే మొట్ట మొదటి సారి సన్నబియ్యం పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. ప్రజా ప్రభుత్వంలో నిర్వహిస్తున్న ప్రతీ సంక్షేమ కార్యక్రమం పేద, మధ్య తరగతి కుటుంబాలకు అండగా ఉండే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన కొనసాగుతుందని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో 200 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సన్నబియ్యం పంపిణీ లాంటి సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిన పౌర సరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మిర్యాలగూడ నియోజకవర్గంలో దాదాపు రూ.450 కోట్లతో నాలుగు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు ప్రారంభించారు పనులు కూడ వేగవంతంగా కొనసాగుతున్నాయనీ వారికి మిర్యాలగూడ నియోజకవర్గ రైతుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రేషన్ కార్డు కలిగిన ప్రతీ ఒక్క నిరుపేద కుటుంబ సభ్యులు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అధికారులు, డీలర్స్, కాంగ్రెస్ నాయకులు, బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ కెమికల్ టెక్నాలజీ లో " డాక్టరేట్ "అందుకున్న ఉదరి గణేష్..




వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 03చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి కి చెందిన ఉదరి గణేష్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ కెమికల్ టెక్నాలజీ లో డాక్టరేట్ పట్టా అందుకోవడం జరిగింది. తదనంతరం మాట్లాడుతూ నేను చిన్నప్పటి నుండి అనేక కష్టాలను ఎదుర్కొంటూ,నా ప్రయాణాన్ని ప్రారంభించాను.ఎన్నో అడ్డంకులను అధిగమిస్తూ అనేక రాత్రులు నిద్రలేక శ్రమిస్తూ నిరంతరం ముందుకు సాగుతూ నేడు నా కలను సాకారం చేసుకున్నా. డాక్టర్ గణేష్ ఉదరి గా మారిన ఈ ప్రయాణం వెనుక నా తల్లిదండ్రుల సపోర్టు ఎంతో ఉంది.ఈ స్థాయికి చేరుకోవడంలో నా తల్లిదండ్రుల కృషి, వారి ఆశయాలు,నాకు ఎల్లప్పుడూ అండగానిలిచిన స్నేహితులు ముఖ్యంగా నాకు జ్ఞానం బోధించిన గురువులు అందరి సహకారం నాకు బలంగా నిలిచింది.నా వెనుక నిరంతరం నడిపించిన అదృశ్య శక్తి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు.వారి ఆలోచనలు,వారి త్యాగం, వారి స్ఫూర్తి లేకపోతే,నేను ఈ స్థాయికి చేరుకునే అవకాశం ఉండేది కాదు.నా విద్యా జీవితాన్ని వెనక్కి తిరిగి చూస్తే,చదవడానికి ఎప్పుడూ భయపడలేదు,కానీ చదువును కొనసాగించేందుకు మాత్రం ఎన్నో అవరోధాలు ఎదుర్కొన్నాను.రోజువారి కూలి పనులు చేస్తూ, నా విద్యాభ్యాసాన్ని కొనసాగించాను.ఎన్నో రాత్రులు ఆకలితో గడిపినా,ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నా అనుకున్న లక్ష్యాన్ని ఎప్పుడూ వదులుకోలేదు.నేడు నా పి. హెచ్ .డి పూర్తి చేసుకున్న ఈ క్షణం, నా తల్లిదండ్రుల గర్వానికి కారణమవ్వడం నాకు గణనీయమైన ఆనందాన్ని అందిస్తోంది.నా విద్యాభ్యాసం ఎం.ఎస్సీ (ఆర్గానిక్ కెమిస్ట్రీ), ఎం.ఎస్సీ (ఫోరెన్సిక్ సైన్స్), బి. ఎడ్ వరకు కొనసాగించిన నేను, ఈ రోజు నా పేరుకు ముందు వచ్చిన “డాక్టర్” అనే పదమే నాకు గొప్ప గౌరవాన్ని, సంతృప్తిని కలిగిస్తోంది.నా డాక్టరల్ డిగ్రీని భారతదేశంలోని అత్యున్నత పరిశోధనా సంస్థల్లో ఒకటైన సి. ఎస్ .ఐ .ఆర్ –ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ, హైదరాబాద్ లో పూర్తిచేశాను. నా పరిశోధన విజిబుల్ లైట్–డ్రివెన్ ఆర్గానో ఫోటోకాటలిసిస్ పై కేంద్రీకృతమై ఉంది.పర్యావరణానికి హాని కలిగించకుండా, పర్యావరణ అనుకూల (ఎకానమీ –ఫ్రెండ్లీ ), హరిత రసాయన సిద్ధాంతాలు (గ్రీన్ కెమిస్ట్రీ ప్రిన్సిపుల్స్ ) ను అనుసరిస్తూ, బయో–సక్రియమైన హెటెరోసైక్లిక్ సమ్మేళనాలను అభివృద్ధి చేయడంలో నా పరిశోధన ప్రత్యేకమైన దోహదం అందించింది. ఇవి ఔషధ పరిశ్రమకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయడం నా ప్రధాన లక్ష్యం. నా పరిశోధన ద్వారా భవిష్యత్ తరాలకు పర్యావరణ అనుకూల,రసాయన పరంగా సురక్షితమైన మార్గాలను అందించగలననే విశ్వాసం నాకు ఉంది.నా శ్రమ దేశానికి ఉపయోగపడాలని, నా పరిశోధన ద్వారా ఔషధ పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను.ఈ అద్భుతమైన ప్రయాణంలో నన్ను ప్రోత్సహించిన, నాకు మార్గదర్శనం చేసిన నా పరిశోధనాధికారి సైంటిస్ట్ డాక్టర్ సూర్యప్రకాశ్ సింగ్ గారుకి నా ప్రత్యేక కృతజ్ఞతలు. వారి మార్గదర్శకత్వం లేకపోతే, నా పరిశోధన విజయవంతం అయ్యేది కాదు. నా తల్లిదండ్రులకు, నా గురువులకు,నా స్నేహితులకు నన్ను నమ్మి నడిపించిన ఈ సమాజానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు.ముఖ్యంగా నా బాల్య దశలో నన్ను విద్యారంగంలో ప్రోత్సహించిన నా గురువామె శివజ్యోతి మేడం సమక్షంలో నేను నా డాక్టరేట్ అందుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఈ రోజు నా గురువామె సమక్షంలో డాక్టరేట్ తీసుకోవడం నాకు మరింత సంతోషాన్ని, గర్వాన్ని కలిగిస్తోంది.నా ప్రయాణం ఎవరికైనా స్ఫూర్తిదాయకంగా నిలిస్తే, అదే నాకు నిజమైన గౌరవం అని అన్నారు. తనకి డాక్టరెట్ రావడంతో చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజలు ఆనందం వ్యక్తం చేసారు. కష్టపడి చదివిన విద్యే నిజమైన ఆస్తి – అది మన జీవితాన్ని మారుస్తుంది!”




# దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్

## ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ సభ్యులకు సత్కారం

దేవరకొండ ఏప్రిల్ 03 వార్త మిర్రర్ దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో గురువారం నాడు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన దేవరకొండ బార్ అసోసియేషన్ సభ్యులు అధ్యక్షులు ఉమామహేష్ ఉపాధ్యక్షులు పసుపుల శ్రీను ప్రధాన కార్యదర్శి కర్నాటి సురేష్ సహకార దర్శి మట్టిపల్లి యాదయ్య కోశాధికారి శ్రీకాంత్ కార్యవర్గ సభ్యులు ఎర్ర కృష్ణ రామావత్ గణేష్ జున్ను ఇదయ్య కేతావత్ శంకర్ లను దేవరకొండ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించి మెమొంటోల్లను అందజేశారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్విటి మాట్లాడుతూ బాధితులకు సమన్యాయం అందించడంలో న్యాయవాదులు కీలక పాత్ర వహిస్తారని అన్నారు. అనంతరం భారతదేశం అధ్యక్షులు ఉమామహేశ్వర్ మాట్లాడుతూ దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ వారు చేస్తున్న సేవలు మరువలేని అని అదే విధంగా దేవరకొండ పట్టణంలో రెండో రౌండ్ స్టూడియోలకోసం సభ్యుల ముస్లిం అభినందించారు. భవిష్యత్తులో న్యాయపరంగా అండగా ఉంటామని దేవరకొండ స్పోర్ట్స్ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్ కోశాధికారి కృష్ణ కిషోర్ గౌరవ అధ్యక్షులు కొండ శ్రీశైలం ముత్యాల సర్వయ్య రాపోలు నిరంజన్ బత్తుల అమర్ వైయస్ కరుణాకర్ భాస్కర్ రెడ్డి తాళ్ల సురేష్ పులిపాటి సర్వే ఆంజనేయులు కాజా కరాటే మాస్టర్ శ్రీను సిరాజ్ జమీర్ డాన్స్ మాస్టర్ జగన్ తిరుపతయ్య రాజు భాస్కర్ మహేష్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



# పేదింటి కలను సహకారం చేసిన రాధాకృష్ణ ట్రస్ట్

## - అభినందించిన మాజీ మంత్రి హరీష్ రావు

కల్వకుర్తి కడ్తల్ ఏప్రిల్ 3 వార్త మిర్రర్ ప్రతినిధి:– పేదింటి కలను సహకారం చేసిన జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సేవలను మాజీమంత్రి, సిద్దిపేట్ శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తోటు మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి లు అభినందించారు. కడ్తాల్ మండలంలోని ముద్విన్ గ్రామంలో గత ఏడాది రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఇంటిని గురువారం హరీష్ రావు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రస్టు చైర్మన్, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పేద ప్రజలకు తన ట్రస్టు ద్వారా చేస్తున్న సేవలను కొని కొనియాడాడు.ముమ్మందు తన ట్రస్ట్ పేద ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని సూచించారు. అనంతరం సిరికొండ గ్రామ పంచాయతీ పరిధిలో బోయిన్ గుట్ట తండాలో సేవాలాల్ మహారాజ్, అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం సభలో పాల్గొన్న హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు జరిగారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నంతకాలం అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే హరిగోశలు పడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో అరహామీ కూడా నెరవేర్చలేదని పండిపడ్డారు. తెలంగాణ ప్రజలను అనేక హరిగోశలు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలో తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధిగా పనిచేస్తే ఇన్ని సమస్యలు ఎందుకు ఉంటాయని పైరయ్యారు. ప్రజా పాలనను గాలికి వదిలి తన కుటుంబ ఆదాయాన్ని పెంచుకుంటున్నాడని సూచించారు. దమ్ముంటే రేవంత్ రెడ్డి బందోబస్తు లేకుండా బోయిన గుట్ట తండకు రావాలని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి సర్కార్ ది మాయ మాటలు తప్ప చేతలు ఒక్కటి లేదని అన్నారు. ప్రజలను మోసం చేసింది కాకుండా చివరికి దేవుళ్ళను కూడా ఒట్టేసి మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంపాల్ నాయక్ జడ్పిటిసిలు ఉప్పల వెంకటేష్, అనురాధపత్యా నాయక్, విజితా రెడ్డి, మాజీ ఎంపీపీలు మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇందిరా ఫెలోషిప్ మహిళా సాధికారిక

## కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ డిసెంబర్ 03 వార్త మిర్రర్ :రాజకీయాల్లో సమాన స్థానాన్ని పొందేందుకు మహిళలు ఇందిరా ఫెలోషిప్ కార్యక్రమంలో పాల్గొనాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. దేవరకొండ పట్టణంలోని 11వ వార్డులో మాజీ ఎంపిటిసి, ఇందిరా ఫెలోషిప్ నియోజకవర్గం ఇంచార్జ్ ఎస్.కె నజ్మా బేగం ఆధ్వర్యంలో ఇందిరా ఫెలోషిప్ మహిళా సాధికారత అనే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ రాజకీయాల్లో మహిళలు సమాన స్థానం పొందేందుకు దేశ భవితవ్యాన్ని రూపొందించేందుకు భారత కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ రూపకల్పన చేశారని వారన్నారు. రాజకీయాల్లో ఆసక్తి కలిగిన మహిళ కార్యకర్తలు రాజకీయరంగంలో మహిళల గొంతులను విస్తృతం చేయడానికి సమాజంలో మహిళలకు అవసరమైన పరివర్తన నడిపించడానికి ఇందిరా ఫిలోషిప్ ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు. ఇందిరా ఫెలోషిప్ ముఖ్య ఉద్దేశం మహిళా సాధికారత ను ముందంజలో ముంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆలంపల్లి నర్సింహా, వడ్త్య దేవేందర్ నాయక్, పిఏసిఎస్ చైర్మన్లు డాక్టర్ వేణుధర్ రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ రహత్ అలీ, మాజీ పట్టణ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యునూస్,శిరందాసు కృష్ణయ్య,ఎస్. కే. నవీద్, జావీద్ బీబీ ఫాతిమా రషీదా బేగం జహీదాబేగం రహీమా బేగం నజియా రహమతి అనీఫా షిఫా సర్దాన్ బి ప్రజలు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శం.....

## అదనపు కలెక్టర్ బి. ఎస్ లత



వార్త మిర్రర్ జగిత్యాల (తిరుమల శంకర్) ఏప్రిల్ 3దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శమని అదనపు కలెక్టర్ బి. ఎస్. లత తెలిపారు. గురువారం అదనపు కలెక్టర్ బి. ఎస్ లత సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన దొడ్డి కొమురయ్య 98వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. ఎస్ లత దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. ఎస్ లత మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేలరాలిన తొలి రక్తపు చుక్క అని, నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని, ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. మహనీయులను ఒక కులానికో, ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి సునీత, బిసి మరియు ఎస్సీ సంఘ అధ్యక్షులు, జిల్లా అధికారులు, కలెక్టరెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 3జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విరించి–2025 వార్షికోత్సవ వేడుకలను గురువారం ఆర్ఆర్ కన్వెన్షన్ హాల్లో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జూపల్లి వేణుగోపాల్ రావు మాట్లాడుతూ..... పాఠశాలల్లో వార్షికోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులలోని ప్రతిభ పాటవాలు వెలికి తీయడానికి దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో రాణించాలన్నారు. విద్యార్థుల చదువు విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చదువుపై దృష్టి పెట్టి భవిష్యత్తులో ఉన్న శిఖరాలను అధిరోహించాలని, సోషల్ మీడియాలకు బానిసలు కాకుండా తగు జాగ్రత్తతో వ్యవహరించాలని సూచించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్న ఉన్నత స్థాయిలో స్థిరపడాలన్న ఉపాధ్యాయులు చెప్పే పాఠాలతో పాటు తల్లిదండ్రుల పెంపకం చాలా ముఖ్యమని అన్నారు. వార్షికోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు పలు సందేశాత్మకమైన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, కరాటే, పౌరాణిక దేశభక్తి నృత్యాలతో పలువురిని అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జూపల్లి వేణుగోపాల్ రావు, డైరెక్టర్ జూపల్లి తిరుపతిరావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.